# International Ozone Preservation Day (16-09-2024)

The Department of Chemistry celebrated “International Ozone Day” on September 16, 2024, with great enthusiasm and commitment to raising awareness about the importance of protecting the ozone layer.

As part of the celebration, an awareness talk on the topic "Health and Environmental Effects of Ozone Layer Depletion" by Dr. A. Venkateswara Rao, HOD, Department of Chemistry at KL University.

The event successfully raised awareness among students about the importance of the ozone layer and the severe consequences of its depletion on health and the environment.

The interactive session by  Dr. A. Venkateswara Rao offered valuable insights, inspiring students and faculty to take active steps in protecting the environment.

To engage students actively in the day's theme organized Drawing and Essay Writing Competitions for General Intermediate and Shine Students of our college. Prizes also distribute to the winners

The day concluded with the announcement of winners from both the drawing and essay writing competitions, and they were recognized for their outstanding contributions.

Overall, the event was a resounding success, bringing together students, educators, and environmental advocates in the shared goal of safeguarding the planet’s ozone layer.





Opening Remarks by Principal
Dr.G.Krishnaveni

Opening Remarks by AO
Dr.V.Narayana Rao







Lecture by Resource Person
Dr.A.Venkateswara Rao, KL

Felicitation to the Resource Person



**Prize Distribution to the winners**





# Paper Clippings

ఈనాడు
epaper.eenadu.net

## ప్రకృతిని ప్రతి ఒక్కరు పరిరక్షించాలి



విజేతలకు బహుమతులు అందిస్తున్న రసాయనశాస్త్ర విభాగాధిపతి ఎ.వెంకటేశ్వరరావు, ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్రకృతిని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని కేఎల్ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి ఎ.వెంకటేశ్వరరావు అన్నారు. ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కొత్తపేట కేబీఎన్ కళాశాల పీజీ, రసాయనశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 'ఓజోన్ పొర క్షీణించడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు' అనే అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవులు తమ విలాసాలకు కాలుష్యం ప్రబలడానికి కారకులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య కారకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని గ్లోబల్ వార్మింగ్ ద్వారా జీవవైవిధ్యం దెబ్బతింటుందన్నారు. వీటిపై విద్యార్థులు అవగాహన పెంచుకుని కాలుష్య కారణాలను తరిమి కొట్టేందుకు ఆవిష్కరణలు అవసరమని చెప్పారు. అనంతరం నిర్వహించిన పోటీలలోని విజేతలకు బహుమతులు అందించారు. ఎస్‌కేపీవీవీ హిందూ ఉన్నత పాఠశాల ఏవో వి.నారాయణరావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, రసాయనశాస్త్ర విభాగాధిపతులు విజయ్‌భాస్కర్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

Date : 17/09/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR )
PageNo : 06

సాక్షి

## పర్యావరణాన్ని పరిరక్షించాలి



పడమట(విజయవాడపశ్చిమ): పర్యావరణాన్ని కాపాడుకుంటేనే ప్రపంచానికి భవిష్యత్ ఉంటుందని కేఎల్ విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఏ.వెంకటేశ్వరరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ, యూజీ రసాయనశాస్త్రం ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఓజోన్ పొర క్షీణించటం ద్వారా పర్యావరణానికి పెనుముప్పు' అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గాలి, నీరు, మట్టి వంటి పదార్థాల నాణ్యతను తగ్గించే కారకాలను కాలుష్యంగా పిలుస్తున్నారు. మానవులు తమ విలాస జీవితాల కోసం కాలుష్యానికి కారకులవుతున్నారని చెప్పారు. హిందూ హైస్కూల్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు కాలుష్యాన్ని అరికట్టేందుకు పాటుపడాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ రసాయనశాస్త్ర విభాగ విద్యార్థులుగా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. విభాగాధిపతులు కేపీటీ విజయభాస్కర్, డాక్టర్ ఓ.శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

17/09/2024 | Vijayawada(Vijayawada West) | Page : 9
Source : https://epaper.sakshi.com/

మంగళవారం 17, సెప్టెంబరు 2024 ఆంధ్రప్రభ

## ప్రకృతిని పరిరక్షించడం అందరి బాధ్యత

### ఓజోన్ పొర క్షీణించడంపై పెనుముప్పు అంశంపై అవగాహన సదస్సు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విజయవాడ, సెప్టెంబర్ 16(ప్రభ న్యూస్) : ప్రకృతి పరిరక్షణ అందరి బాధ్యత కావాలని కేఎల్ విశ్వ విద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ, యుజీ రసాయనశాస్త్రం ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఓజోన్ పొర క్షీణించటం ద్వారా పర్యావరణానికి పెనుముప్పు' అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ ఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గాలి, నీరు, మట్టి వంటి పదార్థాల నాణ్యతను తగ్గించే కారకాలను కాలుష్యంగా సాధారణ పరిభాషలో పిలవటం జరుగుతుందన్నారు. మానవులు తమ విలాసజీవితాల కోసం కాలుష్యానికా కారకులవుతున్నారని చెప్పారు. విద్యుత్ తయారీకి వినియోగించే బొగ్గు వంటి పదార్థాలు రోజురోజుకు తగ్గుతున్న నేపథ్యంలో భవిష్యత్ తరాలకు చాలా ఇంధన వస్తువులు లభించే అవకాశాలు ఉండవన్నారు. కాలుష్యకారకాల వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతిని గ్లోబల్ వార్మింగ్ తద్వారా జీవ వైవిధ్యం దెబ్బతింటుందన్నారు. వీటిపై విద్యార్థులు మరింత లోతైన అవగాహన పెంచుకోవాలన్నారు. తమ చుట్టు ఉన్న సమాజాన్ని చైతన్యవంతం చేయటానికి పాటుపడాలని సూచించారు. హిందూహైస్కూల్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ కాలుష్యానికి కారకులు కాకుండా విద్యార్థులు తమ జీవన విధానాన్ని కొనసాగించాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు కాలుష్యాన్ని అరికట్టేందుకు పాటు పడాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ రసాయనశాస్త్ర విభాగ విద్యార్థులుగా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు కేపీటీ విజయభాస్కర్, డాక్టర్ ఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

17/09/2024 | Vijayawada | Page : 15
Source : https://epaper.prabhanews.com